## సన్న బియ్యంను సద్వినియోగం చేసుకోవాలి

గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్





నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

శుక్రవారం, ఏప్రిల్ 3, 2026 పేజీలు:8





## పాలమూరులో 'గ్యారేజ్'

# గూండాయిజం

- -కలం యోధులపై నిఘా నీడ-జర్నలిస్టుల ఇళ్లపై నిఘా...
- -బైక్‌లపై వేట... వ్యక్తిగత దాడులకు కుట్ర!
- -"కలం మీద కత్తి నీడ... పాలమూరులో 'గ్యారేజ్ రాజ్యం'!".
- -వార్త రాస్తే వేట... ప్రశ్నిస్తే బెదిరింపులు... ఇదేనా ప్రజాపాలన..?

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 1
( ప్రజా జ్యోతి బ్యూరో )

"నిజం రాస్తే నిప్పు అంటుకుంటుందా.? మంటపుడుతుందా" అన్నట్టు పాలమూరులో జర్నలిస్టుల పరిస్థితి మారింది. ప్రశ్నించే కలం కనిపిస్తే చాలు... దానిని వంచాలని, భయపెట్టాలని ప్రయత్నించే కొత్త సంస్కృతి తలెత్తుతోంది.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులపై పెరుగుతున్న బెదిరింపులు, నిఘా చర్యలు కలకలం రేపుతున్నాయి. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన పత్రికా స్వేచ్ఛను అణచివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ వార్తలు రాస్తున్న జర్నలిస్టులపై 'గ్యారేజ్ సభ్యులం' అంటూ చెప్పుకునే కొందరు వ్యక్తులు జర్నలిస్టులపై నిఘా, వేట, బెదిరింపులతో గూండాయిజాన్ని ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.

నిఘా నీడలో కలం యోధులు...వార్త రాస్తే వేట...!

ప్రభుత్వంపై విమర్శాత్మక కథనాలు రాసిన జర్నలిస్టుల ఇళ్ల చుట్టూ తిరుగుతూ, వారి కుటుంబ వివరాలు సేకరిస్తూ, కదలికలపై నిఘా పెట్టడం ఇప్పుడు ఓ కొత్త ట్రెండ్‌గా మారిందని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బైక్‌లపై గుంపులుగా తిరుగుతూ "వాడు

- మిగతా 2లో..

## అర్హులందరికీ ప్రభుత్వ

# పథకాల అమలు

దొరేపల్లి గ్రామసభలో కలెక్టర్ ప్రతీక్ జైన్

2 లో




# అభివృద్ధి వైపు అడుగులు

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ టూరిజం పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.



2 లో

# ఇందిరా బీమాతో .. ప్రతి కుటుంబానికి ధీమా..!

## - అచ్చంపేట అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
## - ఎమ్మెల్యే వంశీకృష్ణ



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి, ప్రజలకు ఇందిరా బీమా పథకాన్ని భరోసగా ప్రారంభించిందని ఎమ్మెల్యే వంశీకృష్ణ వ్యాఖ్యానించారు. గురువారం అచ్చంపేట కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 14వ వార్డు రెండో వార్డ్ సభ కార్యక్రమానికి చైర్మన్ గార్ల పార్టీ శ్రీనివాసులు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై, ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని 15 ఫైనాన్స్ నిధులు కాకుండా ప్రత్యేక నిధులు కేటాయించి, ఆదర్శవంత పట్టణంగా తీర్చిదిద్దమే తమ ఏకైక లక్ష్యం అన్నారు. అదేవిధంగా పారిశుద్ధ్యం తాగునీరు,వీధి దీపాల నిర్వహణ అంశాలను క్రమం తప్పకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో సంబంధిత అధికారులు ఒకరిపై మరొకరు నెపం వేసుకోకుండా బాధ్యత రహితంగా ముందుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో భీమా పథకంతో ఒక్క కోటి 15 లక్షల కుటుంబాలకు ఈ పథకం కుటుంబ యజమానులకు ధీమాగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా రెండో వార్డ్ కౌన్సిలర్ సుంకరీ నిర్మల బాలరాజ్ మాట్లాడుతూ రెండో వాడ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేను కోరగా... ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కాలనీవాసుల సహాయ సహకారాలతో రెండుసార్లు కౌన్సిలర్ గా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీవాసుల సహాయ సహకారాలతో రాజకీయంగా రాణిస్తున్నానని.. దీనికి నిదర్శనం ఈ వార్డు సభలో మాట్లాడుతున్నానని స్పష్టం చేశారు. వార్డు సభలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్. మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ డి మురళి, కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ మాజీ ఎంపీపీ రామనాథం, కో ఆప్షన్ నెంబర్ ఖాదర్, కాలనీవాసులు సుంకరి లింగం సుంకరి మహేష్ శేఖర్ రెడ్డి పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కొత్తగా మంజూరైన రైల్వే లైన్లలో కొల్లాపూర్ ప్రాంతానికి తీవ్ర అన్యాయం

**కొల్లాపూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**

దశాబ్దాలుగా కొల్లాపూర్ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న జడ్చర్ల ఓయ కొల్లాపూర్ రైల్వే లైను విషయంలో మరో మారు కొల్లాపూర్ ప్రాంతానికి తీవ్ర నిరాశ అన్యాయం జరుగుతుంది కేంద్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన రైల్వే లైన్లో గద్వాల్ డోర్నకల్ రైల్వే లైన్లు మంజూరు అయ్యాయి కానీ అంతకంటే ముందు నుండి ఇక్కడి ప్రజల ఆకాంక్ష అయిన ఈ ప్రాంత అభివృద్ధికి అత్యంత అవసరం అయిన జడ్చర్ల నాగర్ కర్నూల్ కొల్లాపూర్ మీదిగా నంద్యాల రైల్వే లైన్ మంజూరు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర మోసం చేసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ నేనిక్కడ నిర్వహించిన ప్రెస్ మీట్ లో విమర్శించారు 1970 దర్శకంలోనే ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు కమ్యూనిస్టు అగ్ర నాయకులు కామ్రేడ్ కటికనేని గోపాలరావు వారి సొంత పైసలతో జడ్చర్ల నంద్యాల రైల్వే ఇప్పుడు ఉన్నటువంటి మహాత్మా గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులపై సర్వేలు నిర్వహించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు ఆ రోజు నుంచి ఇప్పటివరకు కొల్లాపూర్ ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఏదో ఒక నాయకుడు వచ్చి కొల్లాపూర్ మీదుగా రైల్వే లైన్ తీసుకొస్తామని కబుర్లు చెబుతున్నారు ఎన్నికల తర్వాత వారి జాడే కనపడదు అన్నారు ఇన్ని సంవత్సరాల తర్వాత ఈ ప్రాంతంలో ఒక కొత్త రైల్వే లైన్ వస్తే అందులో మొదటి ప్రాధాన్యత జడ్చర్ల నుండి కొల్లాపూర్ మీదుగా వెళ్లే నంద్యాల రైల్వే కావాలని అలా కాకుండా గద్వాల్ టు డోర్నకల్ రైల్వే లైన్ తీసుకురావడం కొల్లాపూర్ కి తీవ్ర అన్యాయం చేసినట్టు అవుతుందని ఆయన తీవ్రంగా విమర్శించారు కేంద్ర ప్రభుత్వం ఎంత పెద్ద ఎత్తున ఈ ప్రాంత ప్రజలకు మోసం చేస్తుంటే ఇక్కడున్న ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే మంత్రి జూపల్లి కృష్ణారావు పార్లమెంటు సభ్యులు మల్లు రవి ఎమ్మెల్సీలు ఇతర ప్రజా ప్రతినిధులు ఎందుకు మౌనం వహిస్తున్నారు అర్థం కావడం లేదు తక్షణమే



ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చే విధంగా జడ్చర్ల నంద్యాల రైల్వే కి సంబంధించి మంజూరు ని తీసుకురావాలని లేనిపక్షంలో మీరే ముందుండి ప్రభుత్వాలపై పోరాటానికి సిద్ధం కావాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు అలా లేని పక్షంలో ఈ ప్రాంత ప్రజల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుందని ఆయన హెచ్చరించారు ఈ ప్రాంత అభివృద్ధి కోసం జరుగుతున్నటువంటి పోరాటంలో రాజకీయాలకు అతీతంగా యువత మేధావులు విద్యార్థి యువకులు పాల్గొన్నారు త్వరలోనే ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం నుంచి సరైన రీతిలో స్పందన రాకపోతే పోరాట ప్రణాళికను ప్రకటించి ఉద్యమాలు ప్రారంభిస్తామని ఫయాజ్ తెలిపారు. కార్యక్రమంలో. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఆర్ ఇందిరా మండల కార్యదర్శి తుమ్మల శివుడు కోడేరు మండల కార్యదర్శి తప్పేట కిరణ్ కుమార్ కొల్లాపూర్ పట్టణ కార్యదర్శి ఎం డి యూసుఫ్ సహాయ కార్యదర్శి రమణ నాయకులు చేపల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కోటకొండలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి)**

కోటకొండలో ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిఆన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ సర్పంచ్ శ్రీ వెంకట్రాములు గౌడ్ గారి అధ్యక్షతన,పంచాయతీ కార్యదర్శి చాణుక్య రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం జరిగింది..ఇట్టి గ్రామ సభ తెలంగాణ గీతంతో ప్రారంభించగా అన్ని శాఖల అధికారులు పాల్గొని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల గురించి మరియు లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించటం జరిగింది..అదే విధంగా రాబోయే కాలంలో గ్రామ పంచాయతీ పరిధిలో ప్రాధాన్యత క్రమంలో చేపట్టబోయే పనుల గురించి తెలియజేయటం జరిగింది..ఇట్టి కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చెన్నప్ప యాదవ్ గారు,వార్డ్ సభ్యులు రామకృష్ణ,చెవుల కిస్టమ్మా,పరశురామ్, రఫీ,ప్రజా ప్రతినిధులు కాశీనాథ్,ప్రభజన్ రావు,ఎడ్ల రాజు, చెవుల మల్లేష్, సాక ప్రవీణ్,బొల్లు రాము,హాజీ,ఎదురింటి రాములు,నీలి దామోదర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..




# పేట కలెక్టరేట్ లో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 02( ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. సర్వాయి పాపన్న గౌడ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.వో శ్రీధర్, సీపీఓ ఖఘ వాహన్, వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, బాలాజీ సఫారే, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు సస్పెండ్



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 02( ప్రజా జ్యోతి)**

తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల నారాయణ పేటలో టిజిటి ఇంగ్లీష్ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న జాహంగీర్ ,నైట్ డ్యూటీ లో ఆరవ తరగతి విద్యార్థి అయాన్ ను విచక్షణ రహితంగా కొట్టడంతో ,వీపు ,కడుపు భాగాల్లో గాయాలయ్యాయి.తల్లి తండ్రులు ,బంధువులు పాఠశాలకు చేరుకొని ప్రిన్సిపాల్ ఖాజా మహబూబ్ ఖాన్ ద్వారా ఆర్ఎల్సీ ఖాజా బహుద్దీన్,విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వారు హుటాహుటిన పాఠశాలకు చేరుకుని విచారణ చేపట్టారు .అనంతరం జాహంగీర్ ను విధుల నుండి తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు

# గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం

### ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికపై గ్రామ సభ నిర్వహణ

**నర్వ ఏప్రిల్ 02 (ఆంధ్రజ్యోతి):-**

గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని సర్పంచ్ టి. హనుమంత రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు. అధికారులు ప్రజలకు వివిధ పథకాలపై అవగాహన కల్పించి, గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, తక్షణ పరిష్కారం కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ గ్రామ సభలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏఈ సుదర్శన్ గౌడ్, ఉపసర్పంచ్ అజయ్, వార్డు సభ్యులు , గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభ

**చిన్నంబావి, ఏప్రిల్ 2,(ప్రజాజ్యోతి)**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా చిన్నంబావి మండలంలోని గ్రామ సభలు విజయవంతంగా ముగిశాయి.గురువారం మండలంలోని 17గ్రామపంచాయతీల్లో నిర్వహించిన ఈ సభలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కింద అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణకు గ్రామ స్థాయిలో మంచి ఆదరణ లభిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామ సర్పంచులు ఉప సర్పంచులు వార్డు నెంబర్లు ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ సమావేశాలు గ్రామ అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామస్వామి, తహసీల్దార్ శ్రీనివాసులు గ్రామ సభలకు హాజరై ప్రజల సమస్యలను నేరుగా విన్నారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రజలతోచర్చించారు.సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సర్పంచులు, వార్డు సభ్యులు, విద్యుత్ శాఖ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు సభల్లో చురుకుగా పాల్గొన్నారు. అధికారులు--ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రతి గ్రామంలో కార్యక్రమం సజావుగా సాగింది.జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్ రెడ్డి పెద్దదగడ గ్రామంలో,తహసీల్దార్ అమ్మాయిపల్లి గ్రామంలో,ఎంపీడీవో లక్ష్మీపల్లి గ్రామంలో పాల్గొని కార్యక్రమాలను పర్యవేక్షించారు. మిగతా గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించి సభలను సమర్ధవంతంగా నిర్వహించారు.



**సంక్షేమ పథకాలపై అవగాహన**
ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అర్హులైన లబ్ధిదారులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజల నుంచి భారీ స్పందన.గ్రామ సభలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ వేదిక ఉపయోగపడుతోందని గ్రామస్తులు. పేర్కొన్నారు.అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెరగడం గ్రామాల అభివృద్ధికి దోహదమవుతుందని.అభిప్రాయపడ్డారు.కృతజ్ఞతలు,గ్రామ సభలను విజయవంతం చేసిన సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## గాయత్రి ఎడ్యుకేషన్ చైర్మన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్

**కొల్లాపూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో గాయత్రి కాలేజీ ఆవరణలోసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర ప్రైవేట్ కళాశాలల సంఘం ఉపాధ్యక్షులు సురగౌని శ్రీనివాస్ గౌడ్,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర ప్రైవేట్ కళాశాలల సంఘం ఉపాధ్యక్షులు, గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మెన్ సురగౌని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.
గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి వర్ధంతి కార్యక్రమంలో సురగౌని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని పాపన్న గౌడ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాపన్న గౌడ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు



ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహనీయుల ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు డి.శ్రీకాంత్ ,గౌడ సంఘం నాయకులు సుదర్శన్ గౌడ్, రామన్ గౌడ్. నరేష్ గౌడ్ , కిరణ్ గౌడ్ , భాస్కర్ గౌడ్ పాల్గొని పాపన్న గౌడ్ కు ఘన నివాళులు అర్పించారు...

# ప్రజా పాలన ప్రగతి పరిపాలన కార్యక్రమం లో సర్పంచ్ జూపల్లి రఘుపతిరావు

**కొల్లాపూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**
కొల్లాపూర్ మండల పరిధిలో ఉన్నకుడికిల్ల గ్రామంలోని సర్పంచ్ జూపల్లి రఘుపతిరావు.ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ దగ్గర నిర్వహించిన ప్రజాపాలనబిప్రగతి పరిపాలన కార్యక్రమం నిర్వహించారు.గ్రామపంచాయతీ దగ్గర నిర్వహించిన గ్రామసభ అలాగే ప్రజాపాలన ప్రగతి పరిపాలన సర్పంచ్ జూపల్లిరఘుపతి రావుఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ జూపల్లి రఘుపతిరావు. మాట్లాడుతూ. ముందుగా ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే మన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణంరేషన్ కార్డులు రేషన్ షాపులలో ఉచిత సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత కరెంట్ మహిళలకు వడ్డీ లేని రుణాలు సన్న వడ్లకు బోనస్ రెండు లక్షల రుణమాఫీ గత ప్రభుత్వ హయాంలో కనుమరుగైన రైతుపనిముట్లకుసబ్సిడీలు ఇప్పుడు సబ్సిడీలు తిరిగి పునప్రారంభించారు, ముఖ్యంగా మన గ్రామం రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు. సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి లో ఈ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతానుఅని చెప్పారు, అలాగే ఏవైనా పనులు చేయడానికి ముందుకు



వస్తే అందరూ సహకరిస్తేనే పని ముందుకు వెళ్తది కాబట్టి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు నాకు తోడుగా రండి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చి దిద్దుతానని వారు ఈ సందర్భంగా అన్నారు కార్యక్రమంలోఅన్ని శాఖలకు సంబంధించిన వారుహాజరయ్యారు, కార్యక్రమంలో. అధికారులు.మాజీ ప్రజాప్రతినిధులు. గ్రామ ప్రజలు. తదితరులు పాల్గొన్నారు.

## కోస్గి తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి)
జిల్లాలోని కోస్గి తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కార్యాలయంలో నిత్యం జరిగే కార్యకలాపాల గురించి, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులు తీసుకుంటున్న చర్యల గురించి ఆరా తీశారు. అనంతరం కార్యాలయంలోని కంప్యూటర్ గది, రికార్డు గదిని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఎంపీడీవో శ్రీధర్, డిప్యూటీ తహశీల్దార్ పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం

### ప్రజా పాలన సమావేశములో ఎంపీడీవో శ్రీనివాసులు

**నర్వ ఏప్రిల్ 02 ( ఏప్రిల్)**
గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఎంపీడీవో శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ హనుమంత రెడ్డి లు గ్రాఅన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు. అధికారులు ప్రజలకు వివిధ పథకాలపై అవగాహన కల్పించి, గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, తక్షణ పరిష్కారం కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ గ్రామ సభలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏఈ సుదర్శన్ గౌడ్, ఉపసర్పంచ్ అజయ్, వార్డు సభ్యులు , గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మక్తల్ 6 వ వార్డు ఉప ఎన్నిక షెడ్యూల్ విడుదల

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి)**
నారాయణపేట జిల్లాలోని మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డు ఉప ఎన్నికకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గత ఫిబ్రవరి 11 న రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు ఎన్నికల సంఘం ఎన్నికలను నిర్వహించింది. అయితే మక్తల్ మున్సిపాలిటీలోని 16 వార్డుల ఎన్నికల నిర్వహణకు జిల్లా ఎన్నికల అధికారి అన్ని ఏర్పాట్లు చేయగా పోలింగ్ కంటే ముందు మక్తల్ పట్టణంలోని 6 వ వార్డుకు నామినేషన్ వేసిన బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడంతో ఫిబ్రవరి 11 న. మక్తల్ మున్సిపాల్టీలోని 15 వార్డులకు మాత్రమే పోలింగ్ జరిగింది. 6వ వార్డు పోలింగ్ బిజెపి అభ్యర్థి మృతితో రద్దు అయింది. తాజాగా మక్తల్ పట్టణంలోని 6వ వార్డు కౌన్సిలర్ ఎన్నిక కు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడంతో గురువారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కలెక్టర్ ఉప ఎన్నిక షెడ్యూల్ వివరాలను వెల్లడించారు. ఈ నెల 2 నుంచి 6 వరకు బీజేపీ అభ్యర్థి నామినేషన్ స్వీకరించడం జరుగుతుందని, 7న నామినేషన్ పరిశీలన, 8 న అప్పీలు కు అవకాశం ఉంటుందని, 9న నిర్ణయం ప్రకటించడం జరుగుతుందని, ఈ నెల 10 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉందని మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికల అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణింద్రా రెడ్డి వెల్లడించారు. ఈ నెల 18 పోలింగ్, 20 న ఓట్ల లెక్కింపు అదే రోజు ఫలితం వెల్లడించడం జరుగుతుందనీ ఆయన తెలిపారు. ఏమైనా అనుకోని కారణాల తో 18న పోలింగ్ జరగక పోతే 19 న పోలింగ్, 20 న కౌంటింగ్ ఉంటుందని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. కాగా గురువారం నుంచి పోలింగ్ జరిగే వరకు (ఈ నెల 20 వరకు ) మక్తల్ పట్టణంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని ఎన్నికల అధికారి ప్రకటించారు.

## ప్రజాపాలన ప్రభుత్వంలోని పేద ప్రజలకు సంక్షేమ పతకాలు.

**వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.**
మండల కేంద్రంలో గురువారం సర్పంచ్ మీసాల పార్వతమ్మ ఉప సర్పంచ్ మధుగాని బాలపిరు గ్రామ పంచాయతీ కార్యదర్శి జి రమేష్ రెడ్డి ఆద్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యక్రమాలపై గ్రామ సభను గ్రామ పంచాయతీ కార్యాలయములో సర్పంచ్ పర్వతమ్మ ఉప సర్పంచ్ మధుగాని బాలు స్పెషల్ ఆఫీసర్ ఎమ్మార్వో ఖజా మైనుద్దీన్ అధ్యక్షతన మండల గ్రామపంచాయతీ పర్యావరణలో గ్రామ సభను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. .మన గ్రామము బాగా అభివృద్ధి జరగాలంటే గ్రామ ప్రజల సహకారం తప్పనిసరిగా ఉండాలి అభివృద్ధి చేసే ప్రతి కార్యక్రమాలను వారు సహకారిస్తే గ్రామము చాల అభివృద్ధి జరుగుతుందని అని కోరారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల ఏఈ గారు ఎలక్ట్రికల్ ఏఈ, అంగన్‌వాడీ టీచర్స్,ఆశ వర్కర్లు, మహిళా సంఘులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల భద్రతపై కట్టుదిట్టమైన చర్యలు

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి బ్యూరో)**

మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా మహిళలు, బాలికలు మరియు విద్యార్థినిల భద్రతను బలోపేతం చేయడంతో పాటు మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీస్ శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు షీ టీమ్స్ మరియు ఏహెచ్‌టీయూ బృందాలు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో చురుకుగా పనిచేస్తున్నాయి.

జిల్లాలోని విద్యాసంస్థలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు మరియు ఇతర రద్దీ ప్రదేశాల్లో షీ టీమ్స్ నిరంతరం నిఘా నిర్వహిస్తూ మహిళల భద్రతకు భరోసా కల్పిస్తున్నాయి. మార్చ్ నెలలో మొత్తం 15 ఫిర్యాదులు అందగా, 5 కేసుల్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. 10 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా 22 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 75 హాట్‌స్పాట్ ప్రాంతాలను పర్యవేక్షించారు.

పాఠశాలలు, కళాశాలల్లో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వినియోగం, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, స్వీయ రక్షణ వంటి అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్నారు. వేధింపులు ఎదురైన వెంటనే డయల్ 100 లేదా 8712659365 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతూ తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇక మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై ఏహెచ్‌టీయూ ప్రత్యేక దృష్టి సారించింది. చైల్డ్‌లైన్, లేబర్ డిపార్ట్‌మెంట్‌లతో కలిసి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తోంది. మార్చ్ నెలలో 15 అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా, 9 మంది బాల కార్మికులను రక్షించారు. 7 కేసులు నమోదు చేసి, 2 కేసుల్లో కౌన్సెలింగ్ నిర్వహించి జరిమానాలు విధించారు. 70 హాట్‌స్పాట్ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు.



బాల్య వివాహాలు, అక్రమ దత్తత, మానవ అక్రమ రవాణా వంటి నేరాలపై ప్రజల్లో చైతన్యం పెంచుతూ, మైనర్ పిల్లలను పనిలో పెట్టుకున్నా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దత్తత ప్రక్రియ ప్రభుత్వ నిబంధనల ప్రకారమే జరపాలని సూచించారు.

సమాచారం అందించేందుకు డయల్ 100, ఏహెచ్‌టీయూ నెంబర్ 8712680066, చైల్డ్‌లైన్ 1098 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.

జిల్లా ఎస్పీ దరావత్ జానకి మాట్లాడుతూ, మహిళలు మరియు పిల్లల భద్రతలో ఎలాంటి రాజీ ఉండదని, ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని పిలుపునిచ్చారు. మహిళలు, బాలికలు ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీమ్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

## నర్వలో హనుమాన్ జయంతి వేడుకలు



**నర్వ ఏప్రిల్ 02 ( ప్రజా జ్యోతి )**

నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో బయటి ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గురువారం హనుమాన్ జయంతి వేడుకలు గ్రామస్తుల ఆధ్వర్యంలో అపూర్వ భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు, శ్రీశ్రీశ్రీ ఉరి బయట ఆంజనేయ స్వామి దేవస్థానం భక్తజన సందోహంతో కళకళలాడింది. ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించగా, భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకుని ఆశీర్వాదాలు పొందారు. మధ్యాహ్నం అన్నదాత వాకిటి రాజశేఖర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. పెద్ద ఎత్తున భక్తులకు ప్రసాద వితరణ జరగగా, భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. సాయంత్రం స్వామివారి శోభాయాత్ర గ్రామ పురవీధుల గుండా అత్యంత వైభవంగా నిర్వహించారు. జైశ్రీరామ్ నినాదాలతో ఊరంతా మారుమోగింది. యువకులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నర్వ మండల శాఖ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రజాపాలన.. "ప్రగతి ప్రణాళిక పై ప్రజల ఆగ్రహం"

**-- 15వ వార్డులో సంక్షేమ పథకాలపై ప్రశ్నించిన ప్రజలు..!**

**-- సంక్షేమ పథకాలపై బి ఆర్ఎస్ కౌన్సిలర్ నిలదీత**

అచ్చంపేట ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని 15వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభలో సంక్షేమ పథకాలు ఎక్కడ..? అమలు అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన గురువారం కలకలం రేపింది. ఇందిరమ్మ ఇళ్లలో వ్యక్తిగతంగా అనుకూలమైన ప్రజలకే ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తున్నారని.. కాలనీ మహిళలు వాగ్వాదానికి దిగుతూ ప్రశ్నించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు బి.ఆర్.ఎస్ కౌన్సిలర్ మన్ను పటేల్ మధ్య సంక్షేమ పథకాలపై వాగ్వాదం జరిగింది. కాలనీ మహిళలు ప్రశ్నించిన సంక్షేమ పథకాలపై నీళ్లు నమిలినా కాంగ్రెస్ నాయకురాలుఇంచార్జ్. ఈ సందర్భంగా 15వ వార్డ్ కౌన్సిలర్ మన్ను పటేల్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఎక్కడ అమలు అవుతుందని ఆయన ప్రశ్నించారు. మళ్లీ ప్రజలను మోసం చేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అని ఆయన ఆరోపించారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో పొందపరచిన 6 గ్యారంటీలు ఎక్కడ అమలు అవుతున్నాయని సూటిగా ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన సంక్షేమ పథకాలు అవే అమలు అవుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతా లేవని కౌన్సిలర్



మన్ను పటేల్ తీవ్రంగా విమర్శించారు. ఇదిలా ఉండగా కాలనీలో మహిళలు ఇందిరమ్మ గృహాలు ఎవరికి అమలు చేశారని.. 5 లక్షల రూపాయలు ఎవరికి ఇచ్చారని ఇందిరమ్మ కమిటీ సభ్యులకు నిలదీశారు. కౌన్సిలర్ మన్ను అసహనం వ్యక్తం చేస్తూ.. వార్డు సభ నుంచి నిష్క్రమించారు. వార్డు సభలో సీనియర్ నాయకురాలు శారద, కౌన్సిలర్ మన్ను పటేల్, కాంగ్రెస్ నాయకులు ఖదీర్ కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఊరూర హనుమాన్ జయంతి ఉత్సవాలు

**- భక్తి శ్రద్ధలతో పూజలు ,అర్చనలు**

**- పల్లకి సేవ,యువకుల శోభా యాత్ర నిర్వహణ**

**మహమ్మదాబాద్ ఏప్రిల్ 2 ( ప్రజాజ్యోతి )**



మహమ్మదాబాద్ మండలం దేశాయి పల్లి నంచర్ల , గాదిర్యాల్ చౌదర్పల్లి మొకర్లాబాద్ మంగంపేట వెంకటరెడ్డిపల్లి గ్రామాల హనుమాన్ భక్తులు హనుమయ్యకు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. నంచర్ల గ్రామంలోఉదయం 9 గంటలకు హనుమాన్ భక్తులు యువకులు జై శ్రీ రామ్ జై హనుమాన్ నినాదాలతో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం హనుమాన్ భక్తి గీతాలతో శోభాయాత్ర నిర్వహించారు. మధ్యాహ్నం అన్న దాత పోలకాలి శ్రీ హరి కుటుంబ సభ్యులు అన్న దాన ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో బి.రాజు, జే. తిరుమల రెడ్డి జి. సంజీవ రెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

# హక్కులు కోల్పోయే తీర్పు:సుప్రీంకోర్టుపై తీవ్ర విమర్శలు

**అలంపూర్ డివిజన్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 02:**

దళిత క్రైస్తవులపై సుప్రీం కోర్టు తీర్పు వ్యతిరేకిస్తున్నాం. డాక్టర్. ప్రేమ్ కుమార్.దళిత క్రైస్తవులపై ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ,ఎస్సీలు మతం మారితే ఎస్సీ రిజర్వేషన్లు వర్తించవని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం చాలా విడ్డూరంగా ఉంది ఇది అణగారిన వర్గాలను అణగతొక్కే ప్రయత్నం లో భాగంగా సుప్రీంకోర్టు తీర్పు ఉందని దళిత క్రైస్తవులను భయబ్రాంతులకు గురిచేసే విధంగా ఉందని వారి మత స్వేచ్ఛకి గొడ్డలి పెట్టులా మారిందని, దళిత క్రైస్తవుల ప్రాథమిక హక్కును కాల రాసేవిధంగా సుప్రీంకోర్టు తీర్పు ఉందని సుప్రీంకోర్టు తీర్పులో కుట్ర దాగి ఉందని ఎస్సీ వర్గాలు మతం మారితే వారి స్థాయి ఏమాత్రం మారదని వారి ఆర్థిక పరిస్థితి గౌరవ మర్యాదల్లో ఎటువంటి తేడాలు ఉండవని, ఎస్సీలు మతం మారిన తర్వాత వారిపై దాడులు జరిగే అవకాశమే లేనట్లు వారు ఇక అణచివేతకు గురికానట్లు సుప్రీం కోర్టు నిర్ధారించగలదా అని ఆయన ప్రశ్నించారు. ఎస్సీలు మతం మారితే రిజర్వేషన్లు వర్తించవని చెప్పడం అణగారిన వర్గాలకు మత స్వేచ్ఛ లేకుండ బంధించడమే అని సామాజిక విప్లవ కారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ గురువారం సుప్రీంకోర్టుకి సవాల్ విసిరాడు ఎవరు ఎలా నడుచుకోవాలో ఎవరు ఏమి తినాలనోకూడా మీరే చెప్పే విధంగా ఉంది.డాక్టర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా తీర్పులు ఇవ్వడమే తప్పు అని ఖండించారు.



## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహా అభియాన్‌కు మండల స్థాయి శిక్షణ తరగతులు

**గండీడ్ ఏప్రిల్ 2(ప్రజా జ్యోతి)**



మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహాఅభియాన్ కార్యక్రమం భాగంగా రెండు రోజులపాటు మండల స్థాయి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ శిక్షణ శిబిరం శు క్రవారం ప్రారంభమై శనివారం వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిజెపి కార్యాలయ క్రమశిక్షణకు, సైద్ధాంతిక బలానికి ఈ శిక్షణ ఒక నిదర్శనమని చెప్పారు. ప్రభుత్వ ప్రజాక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు, అలాగే రాబోయే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.కావున రాష్ట్ర స్థాయి సీనియర్ నాయకులు, మండల మరియు గ్రామ స్థాయి బిజెపి కార్యకర్తలు అందరూ తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజయ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం -- ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

పేదల కళ్లలో ఆనందం చూడాలనే లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చిన్న చింతకుంట మండలం ఉంద్యాల గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు మూడు నెలలు పూర్తయ్యిందని తెలిపారు. గతంలో రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిపోయిన పరిస్థితిని సరిదిద్దుతూ, ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అనంతరం పథకాల లబ్ధిదారులు తమకు కలిగిన ప్రయోజనాలను వివరించారు.

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్‌టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తూ, ఇందుకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు కాగా, 2,500 ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని వెల్లడించారు. ఉంద్యాల గ్రామానికి 33 ఇండ్లు మంజూరు కాగా, 17 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని చెప్పారు. రెండో విడత ఇండ్ల మంజూరు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు.

గ్రామంలో 1,421 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, ఆహార భద్రత, ఆరోగ్యశ్రీ వంటి సదుపాయాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం ద్వారా పేదలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేస్తున్నామని, గ్రామానికి నెలకు 270 క్వింటాళ్ల బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షల భద్రత కల్పించనున్నట్లు వెల్లడించారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కు గ్యాస్ సిలిండర్, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, వరి ధాన్యానికి బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, మండలంలోని 6 పడకల ఆసుపత్రిని 30



పడకల ఆసుపత్రిగా విస్తరించనున్నట్లు చెప్పారు. ఉంద్యాల గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనానికి రూ.33 లక్షలు మంజూరు చేసి కొత్త భవనం నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో కొత్త భవనాన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం ఈ కార్యక్రమం లక్ష్యమని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ప్రజలు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, మహిళలు, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఆర్‌టీసీ ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, గృహ జ్యోతి వంటి పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని పేర్కొన్నారు. ఇండ్లు మంజూరు అయిన వారు నిర్మాణం ప్రారంభించాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి ద్వారానే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని పేర్కొంటూ, సభ అనంతరం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి గ్రామ ప్రజల భాగస్వామ్యం అవసరం. పెద్ద మారూర్, గ్రామ సర్పంచ్ జయమ్మ

**ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికపై గ్రామ సభ నిర్వహణ**

**చిన్నంబావి ఏప్రిల్ 02 ( ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని సర్పంచ్ కేతాపాగ. జయమ్మ లక్ష్మయ్య అన్నారు. గ్రామ రైతు వేదిక ఆవరణలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో సర్పంచ్ మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారంపై విస్తృతంగా చర్చించారు. అధికారులు ప్రజలకు వివిధ పథకాలపై అవగాహన కల్పించి, గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, తక్షణ పరిష్కారం కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ గ్రామ సభలో ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహా రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, మాజీ సర్పంచ్ కల్వకోల్ ఉషనయ్య, వార్డు సభ్యులు



అన్నలదాసి పురేందర్, కె. విష్ణు, పురేందర్ నాయుడు, లక్ష్మి అరుణ, మాజీ వార్డు సభ్యుడు గడ్డం నరహరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఏఈఓ నార్య నాయక్, విద్యుత్ శాఖ అధికారి ఈశ్వరయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు,నాయకులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు అభివృద్ధికి పంటల మార్పిడి, సహజ వ్యవసాయం కీలకం

### -- ప్రత్యేక అధికారి ప్రేమ్ సింగ్

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ) ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల మండలం మాచారం గ్రామ పంచాయతీ, మిడ్జిల్ మండలం అయ్యవారిపల్లి గ్రామ పంచాయతీలలో గురువారం నిర్వహించిన గ్రామ సభల్లో ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్, జిల్లా ప్రత్యేక అధికారి ఎ. ప్రేమ్ సింగ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామ సభలకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులు పంటల మార్పిడి విధానాలను అవలంబించడం ద్వారా నేల ఉత్పాదకతను పెంచుకోవచ్చని తెలిపారు. సహజ వ్యవసాయం పద్ధతులు అనుసరించడం ద్వారా ఖర్చులు తగ్గి, దిగుబడులు మెరుగుపడతాయని వివరించారు.

రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ప్రభుత్వం ఆర్థిక భద్రత కల్పిస్తోందని పేర్కొన్నారు. అలాగే ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పామాయిల్ సాగు విస్తరణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పంట ద్వారా రైతులకు దీర్ఘకాలిక ఆదాయం లభిస్తుందని వివరించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నేల ఆరోగ్యం పరిరక్షణకు సంబంధించిన కొత్త పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## పారాక్వాట్ పురుగుమందుపై తాత్కాలిక నిషేధం

### -- రైతులు ప్రత్యామ్నాయాలు వినియోగించాలి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో )**



రైతులు, ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రమాదకరమైన రసాయన పురుగుమందు పారాక్వాట్ మరియు దాని ఉత్పత్తుల వినియోగం మానవులు, జంతువులకు హానికరమని వివిధ నివేదికలు సూచించిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇన్సెక్టిసైడ్స్ ఆక్ట్, 1968 ప్రకారం ప్రభుత్వం అధికారాలను వినియోగిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పారాక్వాట్ మరియు దాని ఉత్పత్తుల అమ్మకం, నిల్వ, పంపిణీ, తయారీ, వినియోగాన్ని తక్షణ ప్రభావంతో 60 రోజుల పాటు పూర్తిగా నిషేధించింది. ఈ నిషేధాన్ని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ అధికారులు హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ మాట్లాడుతూ, అధికారులు కట్టుదిట్టంగా తనిఖీలు నిర్వహించి నిషేధాన్ని అమలు చేస్తారని తెలిపారు. రైతులు, వ్యాపారులు మరియు సంబంధిత వర్గాలు ఈ నిర్ణయాన్ని గౌరవించి, పర్యావరణానికి హాని కలిగించని ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు.

## అప్పన్నపల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ నగర పరిధిలోని అప్పన్నపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు గురువారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలో స్వయంభూగా వెలిసిన ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంగరంగ వైభవంగా జాతర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే గ్రామానికి చెందిన నాయకులు పాలమూరు శేఖర్, కురుమయ్య, శ్రీనివాసులు, గోవిందు, కురుమూర్తి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

## దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు

**కొల్లాపూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ నియోజకవర్గం పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్లో దొడ్డి కొమరయ్య చిత్రపటం పెట్టి పూలమాలను సమర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన ఆశయాలు సిద్ధాంతాలు ఇప్పుడు ఉన్న యువతరం పాటించాలని ప్రిన్సిపల్ వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మార్క్ పొలోనియస్ దొడ్డి కొమరయ్య గారి సాయుధ పోరాటం గురించి మరియు విశిష్ట సేవలు గురించి అందరికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి సంతోష్ కుమార్, అధ్యాపకులు , బోధనేతరా సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం -- విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ నగరంలోని పాత పాలమూరు 10వ డివిజన్‌లో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక వార్డు సభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ, ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం కలుగుతోందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

పేద, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని పేర్కొంటూ, రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల కుటుంబ బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలకు భరోసా కలుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తూ, కుటుంబ సభ్యులందరికీ ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. విద్యా రంగంలో నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పెన్షన్లు అందని అర్హులకు కూడా త్వరలో మంజూరు చేయనున్నట్లు చెప్పారు. పేదల సొంతింటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి



పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. పాత పాలమూరు ప్రాంత అభివృద్ధికి దశలవారీగా పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లు, రోడ్లు వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.

ప్రజలు తమ సమస్యలను కార్పొరేటర్ ద్వారా తెలియజేస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మేయర్ గుమ్మాల మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, కార్పొరేటర్ రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

### కొండూరు గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ నిర్వహణ

**కొల్లాపూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పెంట్లవెల్లి మండలం పరిధిలో ఉన్న కొండూరు గ్రామంలో గ్రామ సభకు సర్పంచ్ కేతూరి ధర్మతేజ అధ్యక్షత నిర్వహించబడింది.

గ్రామ సభలో గ్రామ అభివృద్ధి ప్రజల సంక్షేమం ప్రధాన అజెండాగా పలు ముఖ్య అంశాలపై చర్చించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్‌గా హాజరైన మండల వ్యవసాయ అధికారి (ఏ. ఓ.) వికాస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించారు.

గ్రామ సర్పంచ్ కేతూరి ధర్మతేజ మాట్లాడుతూ. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలలో గ్రామ లబ్ధిదారుల శాతాన్ని వివరించి,ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ప్రజల మేలు కోసమేనని స్పష్టం చేశారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించారు. ఇందిరమ్మ లబ్ధిదారులు, రేషన్ కార్డులు పొందిన కుటుంబాలు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. గ్రామ



మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బిచ్చన్న,ఉప సర్పంచ్ వద్దేమాన్ రాముడు, గ్రామ పెద్దలు పెద్దకృష్ణ రావు,వార్డు సభ్యులు కావలి ఈశ్వరయ్య, దొబ్బలి వెంకటయ్య, గుందిమల్ల సుధాకర్, రజియా బేగం, వద్దేమాన్ శిరీషతో పాటు అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు,ఆరోగ్య మరియు విద్యుత్ శాఖ సిబ్బంది,యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

చిన్న చింతకుంట మండలం వద్దేమాన్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌సి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రంలోని తరగతి గదులను సందర్శించి, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)తో మాట్లాడిన కలెక్టర్, పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య, వారు వచ్చిన గ్రామాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి ఎంఈఓ మురళీకృష్ణ స్పందిస్తూ, ఈ రోజు పరీక్షకు మొత్తం 253 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. బండ్రవల్లి, లాల్కోట, ముచింతల, అప్పంపల్లి, వద్దేమాన్ తదితర గ్రామాల నుంచి విద్యార్థులు ఈ కేంద్రానికి వచ్చి పరీక్షలు రాస్తున్నట్లు వివరించారు.

5వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులకు మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు పాఠశాలలో తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫస్ట్ ఎయిడ్ కేంద్రాన్ని కూడా కలెక్టర్ పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న వైద్య సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్షయ పాత్ర ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, ఆహార నాణ్యత, మెనూ ప్రకారం సరఫరా జరుగుతోందా అనే అంశాలను పరిశీలించారు.

పరీక్ష కేంద్రంలోని ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.

ఈ తనిఖీలో ఎంఈఓ మురళీకృష్ణతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు



# సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం

### కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపునిచ్చారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ఉన్న సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కలెక్టర్ సహా అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని తెలిపారు. అన్యాయాన్ని ఎదిరిస్తూ సామాన్య ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ఆ మహనీయుని ఆశయాలను అనుసరించి సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని, సంక్షేమ పథకాల ఫలాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, గౌడ సంఘాల ప్రతినిధులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ గా శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి కళ్యాణం

మల్దకల్ ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి):ఆది శిలాక్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా గురువారం శ్రీ తిమ్మప్ప స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయ అర్చకులు,వాల్మీకి పూజారులు శ్రీదేవి,భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణాన్ని వేదమంత్రాలు చాలునల మధ్య నిర్వహించారు. ఎమ్మిగనూరు కు చెందిన బి.నర్సింహులు,జయనందిని దంపతులు,నవీన్ కుమార్ రెడ్డి,శేషిరేఖ దంపతులు,తాటికుంట గ్రామానికి చెందిన ఎం.డాక్టర్ సుప్రజ రెడ్డి, బెంగళూరుకు చెందిన రామచంద్ర కులకర్ణి దంపతులు కల్యాణాన్ని జరిపించారు. వారికి దేవాలయం తరపున శేష వస్త్రం,తీర్థ ప్రసాదములు అందజేశారు. రాత్రి రథోత్సవం భక్తుల గోవింద నామాలతో వైభవంగా జరిగింది.

స్వామి వారికి వెండి కమల పుష్ప హారం వితరణ

హైదరాబాద్ కి చెందిన భక్తుడు బి పవన్ కుమార్ స్వామి వారికి 323 గ్రాముల వెండి కమల పుష్పహారాన్ని బహుకరించారు. ఆ హారాన్ని ఆలయ అర్చకులు స్వామి పాదాల చెంత ఉంచి పూజలు నిర్వహించి స్వామివారికి అలంకరించారు



# ప్రజా పాలన సభలు విజయవంతం





## -ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
## -గ్రామాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కీలకం
## -ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 02 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగాగురువారం నాగర్ కర్నూల్ పట్టణతో పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ-పట్టణ సభలు విజయవంతమయ్యాయి.ప్రజా పాలన -ప్రగతిప్రణాళికలో అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణకు వివిధ గ్రామాలలో మంచి ఆదరణలభించింది.గ్రామ సర్పంచులు,ఉప సర్పంచులు వార్డ్ సభ్యులు గ్రామ ప్రజల భాగస్వామ్యంతోఏర్పాటు చేసిన గ్రామ-పట్టణ సభలు గ్రామాలలోఅభివృద్ధికి ఎంతో సహాయ పడుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం,అధికారులు,ప్రజా ప్రతినిధులు భావిస్తున్నారు.గ్రామాలలో పట్టణాలలో చేపట్టేఅభివృద్ధి పనులు,ప్రభత్వ పథకాల అమలు ప్రజల సమస్యల పరిష్కారంపై గ్రామ సభలలో అధికారులు,సర్పంచులు విస్తృతంగా చర్చించిప్రజల సమస్యలను తెలుసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామ సభలలో నిర్ణయించారు.ప్రజా పాలన గ్రామ సభలలో భాగంగా నాగర్ కర్నూల్ నియోజకవర్గం లోని తెల్కపల్లి మండలం కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలు,అభివృద్ధి అవసరాలు,స్థానిక మౌలిక సదుపాయాలపై చర్చించారు.కాలనీలలో రోడ్లు,డ్రైనేజీ,తాగునీరు,వీధి దీపాలు వంటి అంశాలపై ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించిఅనంతరం మండల కేంద్రంలోని సింగల్ విండోకార్యాలయంలో ాుాజూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యేపీరంభించారు.ఈ సందర్భంగా రైతులు,సంఘ ప్రతినిధులు,స్థానిక నాయకులు,అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్ర శేఖర్ ,ఉప సర్పంచ్ శ్రీనివాసులు ,మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ ,ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, వార్డ్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మునిసిపల్ కౌన్సిలర్ల సమావేశం

## తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం పర్యటక పురావత్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్ ఏప్రిల్ 2 ప్రజా జ్యోతి**

మునిసిపల్ పట్టణ కేంద్రంలో ఉన్న మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం రోజు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి సత్యం. అధ్యక్షత నిర్వహించి న కార్యక్రమానికి.రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు.నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్. కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ యాదగిరి. కొల్లాపూర్ తసిల్దార్. ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కౌన్సిల్ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు తమ వార్డులో ఉన్న సమస్యలపై ప్రస్తావించారు.అందులో భాగంగా 10వ. వార్డు కౌన్సిలర్ బోరెల్లి మహేష్ మాట్లాడుతూ. మా వార్డు దళిత వార్డు మా వార్డు పై సానుకూలంగా స్పందించి వార్డు అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయించి వార్డు అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు.
వార్డులో ప్రధానంగా తాగునీటి సమస్య మరియు ఎస్సి కమ్యూనిటి హాలు, మైనార్టీ కమ్యూనిటి హాలు చెన్నకేశవ స్వామి ఆలయ నిర్మాణము మరియు ఒపెన్ జిమ్ పార్కు సీసీ రహదారులు సైడ్ డ్రనేజ్ లు వృధ్యాప ఫించన్లు, వితంతువు ఫించన్లు 11కె విద్యుత్ సమస్య ఒక ట్రాన్స్ఫార్మర్ ని ఏర్పాటు చేయాలని వికలాంగులకు ఆసరా నిలవాలని కోరారు మంత్రి జూపల్లి కృష్ణారావు రావు మాట్లాడుతూ. కొల్లాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం టూరిజం నిధుల నుండి ఇప్పటికే 18 కోట్ల 25 లక్షలు మంజూరు చేయడం జరిగింది. గత 7 సంవత్సరాలుగా మరుగున పడిన కొల్లాపూర్ మున్సిపల్ భావన నిర్మాణనికి 3 కోట్లు బండయ్య గుట్ట దగ్గర కల్యాణ మండపానికి 3 కోట్లు మినీ స్టేడియం అభివృద్ధి కోసం 4 కోట్లు చుక్కాయిపల్లి మినీ ట్యాంక్ బండ్ కోసం 6 కోట్లు శమి వృక్ష దుర్గా దేవి ఆలయం నిర్మాణానికి 1 కోటి రూపాయలు అంబేద్కర్ జంక్షన్ మరియు అల్లూరి సీతారామరాజు జంక్షన్ నిర్మాణా అభివృద్ధికి కృషి చేస్తున్నామని, కొల్లాపూర్ మున్సిపాలిటీ ని ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ గా తీర్చిదిద్దే కార్యక్రమం చేస్తున్నామని అందుకు గాను ఎన్జీవోలను కలుపుకొని కొల్లాపూర్ మున్సిపాలిటీ ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని జిల్లాలో కొల్లాపూర్ మున్సిపాలిటీ ని అభివృద్ధి లో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.కార్యక్రమంలో కొల్లాపూర్ మున్సిపల్ కౌన్సిలర్లు 8వ. వార్డు కౌన్సిలర్ అన్వర్ పాషా .13 వార్డు కౌన్సిలర్ వంగ అనూష రాజశేఖర్ గౌడ్. 4వ.వార్డు కౌన్సిలర్ ఖాదర్ పాషా. 19వ.వార్డు కౌన్సిలర్ కటమోని లహరి వేణుగోపాల్ గౌడ్,15 వ. వార్డు కౌన్సిలర్ నరసింహ. 16వ. వార్డు కౌన్సిలర్ పెబ్బేటి శేఖర్ గంగపుత్ర గారు, 17వ. వార్డు కౌన్సిలర్ కర్నె శివ,11వ.వార్డు కౌన్సిలర్ గుండ్రాతి స్వప్న శిల్ప కిరణ్ తేజ గౌడ్. 2వ.వార్డు కౌన్సిలర్ బింగి జయలక్ష్మీ మహేష్. పాల్గొన్నారు

# జడ్చర్లలో న్యాయవాదుల నూతన నాయకత్వానికి ఘన సన్మానం

**జడ్చర్ల, ఏప్రిల్ 02, ప్రజా జ్యోతి**

జడ్చర్ల పట్టణంలో న్యాయవాదుల సంఘ చరిత్రలో ఒక విశిష్ట ఘట్టంగా నిలిచే కార్యక్రమం గురువారం అత్యంత ఘనంగా జరిగింది. జడ్చర్ల అడ్వకేట్ బార్ అసోసియేషన్‌కు ఇటీవల ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను జడ్చర్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం ద్వారా న్యాయ వృత్తికి ఉన్న గౌరవాన్ని మరింతగా ప్రతిబింబించారు. ఈ కార్యక్రమం కేవలం ఒక సన్మాన కార్యక్రమంగా కాకుండా, న్యాయవాదుల సమాఖ్యలో ఐక్యత, సేవాభావం, బాధ్యతాయుత నాయకత్వం వంటి విలువలను ప్రతిష్ఠాత్మకంగా ప్రతిఫలింపజేసిన సందర్భంగా నిలిచింది. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన యాదిరెడ్డి గారిని, వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన అబ్దుల్ కరీం, ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నల్ల రాములు గారిని, కోశాధికారిగా బాధ్యతలు చేపట్టిన పాండు కుమార్ , జాయింట్ సెక్రటరీగా నియమితులైన లక్ష్మీనారాయణ, గ్రంథాలయ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సాహితి రెడ్డి, స్పోర్ట్స్ సాంస్కృతిక కార్యదర్శిగా ఎన్నికైన హాజీ రావుప్ ప్రత్యేకంగా సత్కరించారు. అదేవిధంగా ఈసీ సభ్యులుగా ఎన్నికైన విజయలక్ష్మి, శేష సాహిని, తిరుపతయ్య ను కూడా ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ నూతన కమిటీ సభ్యులు తమ కర్తవ్యపరమైన దృక్పథంతో, పారదర్శకతతో కూడిన పరిపాలనతో జడ్చర్ల ప్రాంతంలో న్యాయ సేవలను మరింత ప్రజలకు చేరువ చేయాలని సంకల్పించారు. న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడం, యువ న్యాయవాదులకు మార్గదర్శకత్వం అందించడం, సమాజానికి న్యాయం అందించే ప్రక్రియను వేగవంతం చేయడం వంటి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఈ కమిటీ సిద్ధంగా ఉందని వారు స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమం జడ్చర్ల అడ్వకేట్ బార్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించబడగా, ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖులు కొత్త కమిటీ సభ్యులను ప్రోత్సహిస్తూ వారికి వ్యక్తిగతంగా అభినందనలు తెలియజేశారు. జడ్చర్ల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సుల్తాన్, ఉపాధ్యక్షులు తెలుగు శేఖర్ , శ్రీధర్, డేవిడ్, రఘు, పర్వతాలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతు తెలియజేశారు. ప్రతి కమిటీ సభ్యుడికి ప్రత్యేక గుర్తింపుతో సన్మానం చేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. న్యాయవాదుల సంఘం మరింత సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలనే లక్ష్యంతో ఈ నూతన కమిటీ ముందుకు సాగుతుండడం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేశారు. యువ న్యాయవాదులు ఈ నాయకత్వాన్ని ఆదర్శంగా తీసుకుని న్యాయ సేవలో తమ వంతు పాత్ర పోషించేందుకు ఉత్సాహం కనబరిచారు. మొత్తం మీద, ఈ సన్మాన కార్యక్రమం జడ్చర్ల న్యాయవాదుల సమాఖ్యకు ఒక కొత్త ఊపిరిని నింపినదిగా, సమాజానికి సేవ చేయాలనే తపనతో కూడిన నాయకత్వాన్ని ప్రోత్సహించినదిగా నిలిచింది. నూతన కమిటీ ఆధ్వర్యంలో న్యాయ వ్యవస్థ మరింత శక్తివంతంగా, ప్రజలకు చేరువగా మారుతుందనే ఆశాభావం కార్యక్రమంలో ప్రతిధ్వనించింది.

## భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

గద్వాల ఏప్రిల్ 02(ప్రజా జ్యోతి ప్రతినిధి):భూభారతి,ఇతర దరఖాస్తులను పెండింగ్ లో ఉంచవద్దని,త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం గద్వాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంతో పాటు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రతి సోమవారం ప్రజావాణికి కూడా వివిధ భూ సమస్యలపై ప్రజలు పెద్ద ఎత్తున వినతిపత్రాలు ఇస్తున్నారని,మండల స్థాయిలోనే రెవెన్యూ అధికారులు వివిధ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.ఇనాం కేసులకు సంబంధించి ఎప్పటికప్పుడు హియరింగ్ చేస్తూ ఓఆర్ సి ఇవ్వాలన్నారు.అనంతరం కలెక్టర్ గద్వాల తహసిల్దార్ కార్యాలయంలోని సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు.సెన్సస్ కార్యకలాపాలు,ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ వేగవంతం కావాలన్నారు.అలాగే ఆయా కార్యాలయాల్లోని పలు విభాగాలను సందర్శించి పాత ఫైల్స్ ను క్లియరెన్స్ చేయాలని 99 రోజుల కార్యక్రమంలో ఆదేశించినప్పటికీ అలాగే ఉంచడం సరికాదన్నారు.పాత ఫర్నిచర్ ను తొలగించి కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా గురువారం బాధ్యతలు చేపట్టిన కృష్ణ తో పాటు ఆర్డీవో కార్యాలయ పరిపాలన అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాగరాజు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ పర్యటనలో ఆర్డీవో శ్రీనివాసరావు,గద్వాల తహసిల్దార్ హరికృష్ణ,ఉప తహసిల్దారు శివకుమార్,ఇతర అధికారులు,తదితరులు ఉన్నారు.

